www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం | 19 | నవంబర్ | 2025 | పేజీలు: 08

# సహజ ప్రసవాలు పెంచాలి

## మంత్రి వివేక్ వెంకట స్వామి



గజ్వేల్, అక్షిత ప్రతినిధి : మాత శిశు ఆరోగ్య కేంద్రంలో సహజ ప్రసవాలు సంఖ్యను పెంచుతూ గర్భవతులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమలు, గనుల, భూగర్భశాస్త్ర శాఖ మంత్రి జీ. వివేక్ వెంకట స్వామి అదేశించారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమలు, గనుల, భూగర్భశాస్త్ర శాఖ మంత్రి జీ. వివేక్ వెంకట స్వామి ఆకస్మికంగా సందర్శించి డాక్టర్ లు అందిస్తున్న సేవలను పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ ఈ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో నెలకు 300 నుండి 400 వరకు ప్రసవాలు జరుగుతున్నట్టు ప్రసవాలలో సిజేరియన్ కాకుండా నార్మల్ డెలివరీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ పేషంట్లతో అన్యోన్యంగా డాక్టర్లు మెలగాలని తెలిపారు. ఈ హాస్పిటల్ వాతావరణం బాగుంది కాబట్టి పేషెంట్స్ కు ఇంకా మెరుగైన సేవలు అందించడానికి హాస్పిటల్‌కు ..మిగతా 2లో

### జల్ సంచయ్ జన్

# భాగీదారీ అవార్డు

## మంత్రి సిఆర్ పాటిల్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : జల్ సంచయ్ జన్ భాగీదారీ 1.0 విభాగంలో జాతీయ స్థాయిలో 3 వ కేటగిరి నందు మహబూబ్ నగర్ జిల్లా మూడవ స్థానంలో నిలిచింది. మంగళవారం న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ హాజరైన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ చేతుల మీదుగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, డిఆర్డిఓ నర్సింహులు పురస్కారంలు అందుకున్నారు. 25 లక్షల నగదు బహుమతి లభించింది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం జలశక్తి అభి యాన్ కింద చేపట్టిన జల్ సంచయ్- జల్ భాగీదారీ (జేఎస్బీ) పథకం 2024- 25 సంవత్సరంలో డీఆర్డీఓ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం ద్వారా జల సంరక్షణ పనులు చేపట్టారు. జల సంరక్షణ కోసం చేపట్టిన ఈ పనుల్లో అత్యధి కంగా పనులు చేసినందుకు గాను మహబూబ్ నగర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించింది. కేంద్ర ..మిగతా 2లో



# రైతుల కన్నీరు తుడవరా ?

### చోటే బాయ్.. బడే బాయ్ దొందూ దొందే

### పత్తి రైతుల ఇక్కట్లు

### మాజీ మంత్రి హరీష్ రావు

వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ లోని ఎనుమాముల మార్కెట్లో రాష్ట్రవ్యాప్తంగా తలెత్తిన పత్తి కొనుగోలు సమస్యలపై ప్రత్యక్షంగా మక్కలు పత్తి రైతులతో మాట్లాడి వారి సమస్యలను మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలుసుకున్నారు. వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతు తెలంగాణలో పత్తి రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వంద్వ వైఖరిని తీవ్రంగా ఆక్షేపించారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కష్టంను అర్థం చేసుకుని, ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు పత్తిని కొనుగోలు చేసి, రైతులకు ఆర్థిక భరోసా కల్పించింది. రైతు శ్రమను గౌరవించే విధంగా నిర్ణయాలు తీసుకుందనీకానీ నేడు వచ్చిన ప్రభుత్వాలు ఒక రైతు నుండి 7 క్వింటాళ్లు పత్తి ని మాత్రమే కొనుగోలు చేస్తామంటూ, నిబంధనలు తేవడం ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతుల్ని మరింత నష్టంలోకి ..మిగతా 2లో



# మత్తును చిత్తు చేద్దాం

### దుండిగల్‌లో డ్రగ్స్ నివారణపై ప్రతిజ్ఞ



మేడ్చల్, అక్షిత బ్యూరో : మత్తును చిత్తు చేసేందుకు సమష్టి పోరు చేద్దాం. డ్రగ్స్ కట్టడికి వ్యూహాత్మకంగా పనిచేద్దాం. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ పురపాలక పరిధి నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, మంగళవారం దుండిగల్ గ్రామంలోని పిహెచ్ సి సెంటర్లో మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణలత మెడికల్ ఆఫీసర్ ..మిగతా 2లో



# ఆరోగ్య సేవలను బలోపేతం చేయాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, అక్షిత ప్రతినిధి : మధుమేహం కారణంగా సంభవించే కంటి చూపు సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించి, "దృష్టి" కార్యక్రమంతో సమగ్ర స్క్రీనింగ్ ద్వారా ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ ..మిగతా 2లో

## సహజ ప్రసవాలు పెంచాలి



**మొదటి పేజీ తరువాయి...**

కావలసిన మౌలిక వసతులు, సౌకర్యాలు, వైద్య పరికరాలు అందిస్తామని వైద్యం విషయం లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే డాక్టర్ ల విధి అని మీ విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి, ఎంఎల్ సి యాదవ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, ఆర్డీఓ చంద్రకళ, డిసిఎచ్ ఓ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డు



**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వ సూచనల మేరకు ఈ పథకం కింద జిల్లాలోని 16 మండలాల పరిధిలో 19,439 పనులు చేపట్టారు. ఇం దులో గృహాల్లో మ్యాజిక్ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, పత్తి చేలలో కుంటలు, ఎంఐ ట్యాంకులు, చెరువుల పూడికతీత, ఊట కుంటలు, చెక్ డ్యాంలు, గుట్టల వద్ద కందకాలు, వరద కట్టలు, బోర్వెల్ రీచార్జి, స్ట్రక్చర్లు, రూఫ్ వాటర్ ఇంకుడు గుంతలను నిర్మించి నీటి సం రక్షణ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెంపునకు చర్యలు చేపట్టింది. ఆయా వివరాలను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎప్పటికప్పుడు జల్ సంచయ్- జల్ భాగీదారి పోర్టల్లో నమోదు చేసి అవార్డు వచ్చేందుకు దోహదపడింది. జిల్లాకు జల సంచాయ్ జన్ భాగీ దారీ పురస్కారం లభించడం పట్ల కలెక్టర్ విజయేందిర బోయి హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది సమిష్టి కృషితో, విలువైన ప్రజల భాగస్వామ్యంతో ఈ పురస్కారం లభించిందని అన్నారు జిల్లాకు పురస్కారం రావడానికి కృషిచేసిన అధికారులు, ప్రజలు సహకారం, అందించిన ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాకు పురస్కారం లభించడం పట్ల స్థానిక సంస్థల, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,అధికారులు,ప్రజా ప్రతినిధులు శుభాంక్షలు తెలిపారు.

## మత్తును చిత్తు చేద్దాం



**మొదటి పేజీ తరువాయి...**

మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల విక్రయం, కొనుగోలు వంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణలత మెడికల్ ఆఫీసర్ సిహెచ్ఓ. ఎండి సిరాజుద్దీన్, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల కన్నీరు తుడవరా ?

**మొదటి పేజీ తరువాయి...**

నెట్టుతున్నాయనీ గత కొద్ది రోజుల క్రితం తుఫాను ప్రభావంతో పత్తి చేనులో ఆగమే భారీగా రైతులు నష్టపోయారన్నారు. ఇప్పుడు తేమ పేరిట కొనుగోళ్లకు సిసిఐ నిరాకరించడంతో ఈ నెలలో కేవలం ఒక లక్ష టన్నుల పత్తిని కొనుగోలు చేసినట్టు లెక్కలు ఉన్నాయి అసలు ఈ సీజన్లో అంచనా వేసిన 28 లక్షల టన్నుల ఉత్పత్తి తో పోలిస్తే కొనుగోలు చేసింది చాలా స్వల్పం అలాంటప్పుడు రైతుకు తోడుగా నిలవాల్సిన ప్రభుత్వాలు కొత్త సిసిఐ నిబంధనలు పెట్టి, పండించిన పత్తిలో పెద్ద భాగం అమ్ముకునే పరిస్థితినే లేకుండా చేశాయనీ. ఇవి రైతును కుంగదీసే నిర్ణయాలన్నారు. బీజేపీ%-%కాంగ్రెస్ ప్రభుత్వాల కపట వైఖరిని మార్చుకోని వెంటనే నిబంధన సడలించి పత్తిని కొనుగోలు చేయాలనీ ఒకవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విదేశాల నుండి పత్తి దిగుమతులపై పన్నులు తగ్గిస్తూ, దేశీయ రైతులపై కఠిన నిబంధనలు పెడుతోంది. మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం తప్ప రైతు కోసం ఒక్క చర్య కూడా తీసుకోవడం లేదనీ 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీల కంటే



పొలాల్లో ఉండే దిష్టిబొమ్మలు నయమన్నారు. దిష్టిబొమ్మలు పంటను కాపాడుతాయి.. ఈ 16 మంది బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఉండి, రైతుల గురించి ఒక్క మాట మాట్లాడరు. 16 మంది బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ కోసం ఏం చేస్తున్నారన్నారు. పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఈ ప్రభుత్వాలకు కనికరం లేదా? ఈ కాంగ్రెస్ ఎంపీలు నోరు తెరిస్తే



కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే సరిపోతుందన్నారు.పత్తి రైతుల గురించి కాంగ్రెస్ ఎంపీలు కేంద్రాన్ని ప్రశ్నించరు, బీజేపీ ఎంపీలు కేంద్రాన్ని అడగరు -ఇద్దరి పాత్ర ఒకటే 'మియా బడే మియా చిన్న మియా సుబాన్ అల్లా!' ఈ రెండు ప్రభుత్వాలు కలిసి తెలంగాణ పత్తి రైతులను నట్టేట ముంచుతున్నాయన్నారు. "పత్తి రైతు కన్నీళ్లు చూసి స్పందించలేని ప్రభుత్వాలు ప్రజల్లో తిరిగి తిరుగుతూ తీర్పు వినవలసి ఉంటుంది. రైతు బతుకు కోసం మేము ఎన్ని సార్లు అయినా ఉద్యమిస్తాం, పోరాడుతాం. తెలంగాణ రైతు పట్ల మా అంకితభావం కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, మీద జిల్లాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు వివిధ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మరియు ఇన్చార్జులు,ముఖ్య నాయకులు,మహిళా నాయకురాలు, యువజన నాయకులు, కార్యకర్తలు రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవలను బలోపేతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బండారు నగర్ లో ఉన్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో, ఇందిరానగర్ కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న మధుమేహ దృష్టి ఉచిత శిబిరాలను సందర్శించి రెటినోపతి స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మధుమేహ రోగులకు రెటినోపతి స్క్రీనింగ్ కార్యకలాపాల పురోగతిని సమీక్షించి, కంటి చూపు రక్షణలో ఈ కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు. మిషన్ మధుమేహ దృష్టి స్క్రీనింగ్‌ను వేగవంతంగా నిర్వహించి, ప్రతి అర్హుడికి పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో మధుమేహం ఉన్న రోగులు అందరినీ స్క్రీనింగ్ నిర్వహిస్తున్న శిబిరానికి తీసుకువచ్చే



బాధ్యత ఆశ వర్కర్ల పై ఉందని ఆదేశించారు. అందర్నీ శిబిరానికి తీసుకువచ్చి స్క్రీనింగ్ నిర్వహించినప్పుడే కార్యక్రమం లక్ష్యాన్ని సాధించగలమని కలెక్టర్ సూచించారు. స్క్రీనింగ్ కోసం వచ్చే రోగులను ఎక్కువ సేపు వేచి ఉండనీయకుండా త్వరగా స్క్రీనింగ్ పూర్తి చేసి వారికి నివేదిక ఇచ్చి పంపించాలని కలెక్టర్ ఆదేశించారు.

**భవన నిర్మాణ పనుల పరిశీలన**

జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో నూతనంగా నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ నూతన భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణాన్ని నాణ్యవంతంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన వసతిగృహ భవనాన్ని జనవరి 26వ తేదీ లోపు ప్రారంభానికి సిద్ధమయ్యేలా పూర్తి చేసి అప్పగించాలని కలెక్టర్ సంబంధిత గుత్తేదారుకు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ రామచంద్రరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వరంగల్ జిల్లాకు జల సంచాయ్-జన్ భాగీదారి అవార్డు..

**దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి - 2 లో వరంగల్ జిల్లాకు ప్రథమ స్థానం...**

**అవార్డు లభించడంపై సంతోషం వ్యక్తం చేసిన కలెక్టర్ డా.సత్య శారద**





**వరంగల్, అక్షిత బ్యూరో:** మరోసారి జాతీయ వేదికపై వరంగల్ జిల్లా ఖ్యాతి విరాజిల్లింది. వరంగల్ జిల్లాకు జల అవార్డుల్లో భాగంగా, జల సంచాయి-జన్ భాగీదారి అవార్డు లభించింది. కేంద్ర ప్రభుత్వం జల్ శక్తి అభియాన్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2024-2025 సం.కు సంబంధించి "జల సంచాయ్ -జన్ భాగీదారి 1.%వా%" అవార్డు కు దక్షిణ భారత దేశం లో జల సంరక్షణ కేటగిరి - 2 లో వరంగల్ జిల్లా కు తొలి స్థానం దక్కిన తరుణం లో మంగళ వారం డిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమం లో కేంద్ర జలశక్తి మంత్రివర్యులు సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అవార్డు స్వీకరించారు.

అవార్డు లభించడంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పందిస్తూ, జిల్లాకు జలసంచాయ్-జన్ భాగీదారిలో తొలి స్థానం దక్కడంతో పాటు అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల సమష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతో ఈ ఘన సాధ్యమైందని స్పష్టం చేశారు.

ప్రజల భాగస్వామ్యం తో నీటి సంరక్షణ పనులను జిల్లాలోని ప్రజల భాగస్వామ్యంతో 42,342 ఇంకుడు గుంతలు, 8,013 సేద్యపు కుంటలు, 260 చేప పిల్లల పెంపకం కుంటలు, మట్టి కట్టలు, రాక్ పిల్ డ్యామ్ లు, కాంటూరు కందకాలు రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, బోరు బావుల పునరుద్ధరణ పనులు, ఫీడర్ కాలువలు, చెక్ డ్యామ్ లు, గ్రామాలలో బోరు బావుల వద్ద వృధా గా పోయే నీటిని భూమిలోకి ఇంకే విధంగా రీఛార్జ్ పిట్ లతో పాటు రైతుల భూములలో డ్రిప్ ఇరిగేషన్, అటవి భూములలో కందకాలు, చిన్న ఊట కుంటలు మొదలైన నీటి సంరక్షణ పనులను చేయడం జరిగిందని ఈ నీటి సంరక్షణ పనుల వలన జిల్లాలో భూగర్భ జలాలు పెరిగాయని ఇట్టి అవార్డు తో పాటు జిల్లా కు రూ.కోటి రూపాయల నగదు కూడా దక్కిందని అన్నారు. అవార్డు రావడానికి కృషిచేసిన అధికారులకు, సహకారాన్ని అందించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

అవార్డు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి రామిరెడ్డి ఉన్నారు.

వరంగల్ జిల్లాకు జల సంచాయ్- జన భాగీదారి అవార్డు లభించడంపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మినిస్టీరియల్ డిజిఓ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి



**సుల్తాన్ బజార్, అక్షిత న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలు కాకమునుపే తమకు పదోన్నతులు కల్పించాలని తెలంగాణ మినిస్ట్రియల్ అండ్ గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఇల్లందుల రాజగోపాల్, అజార్ అహ్మద్ లు డిమాండ్ చేశారు. మంగళవారం కోటిలోని డిఎంఈ, డిహెచ్ కార్యాలయాల్లో తమ సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... వైద్య ఆరోగ్య శాఖలో మినిస్ట్రియల్ పీజీవోలుగా పనిచేస్తున్న తమకు పెండింగ్ లో ఉన్న పదోన్నతులు కల్పించాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్, డిఎం ఈ డాక్టర్ నరేంద్ర కుమార్ లకు వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. గత కొంతకాలంగా ఆఫీస్ సెక్రటరీ టు ఏవో, జూనియర్ అసిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్ పదోన్నతుల కోసం దాదాపు 4 వందల మంది ఎదురుచూస్తున్నారనీ తెలిపారు. ఈ విషయమై గత కొన్ని సంవత్సరాలుగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తే ఇన్ని రోజులు కోర్టు కేసులని కాలయాపన చేశారని ప్రస్తుతం కోర్టు కేసు అయిపోనందున తమకు వెంటనే పదోన్నతులు కనిపించాలని వారు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికలు కాకమునుపే తమకు పదోన్నతులు కల్పించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. తాము తమ సమస్యలపై న్యాయపోరాటం మాత్రమే చేస్తున్నామని ఏ సంఘానికి మేము వ్యతిరేకం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ లతీఫ్ దిన్ ముజాహిద్, ధరావత్ గోవింద్, మహమ్మద్ సలావుద్దీన్, జె రవీందర్, కోశాధికారి అఫ్జల్ ఖాన్, సంయుక్త కార్యదర్శి యుగంధర్, దివ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ అషక్ అహ్మద్, పబ్లిసిటీ సెక్రటరీ విజయలక్ష్మి, ఉమెన్స్ వింగ్స్ సెక్రెటరీ తన్వీర్ జైనాబ్ తదితరులు పాల్గొన్నారు.

# "అక్షిత న్యూస్" కథనానికి స్పందన

**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** గత కొన్ని రోజుల కిందట సిసి రోడ్డు వేశారు మట్టి పోయడం మరిచారు అనే శీర్షికతో వార్తా కథనం ప్రచురితమైంది. దీనితో అధికారులు స్పందించి ఆత్మకూరు ప్రధాన రహదారి నుండి ఆత్మకూరు గ్రామంలోకి వెళ్లే సిసి రోడ్డుకు ఇరువైపులా మట్టి ఉపయోగించడం జరిగింది. సిసి రోడ్డు వేసిన పక్కన మట్టి లేకపోవడంతో ఆత్మకూరు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అక్షిత న్యూస్ ఎఫెక్ట్ తో అధికారులు స్పందించి మట్టి పోయించినందుకు అక్షిత న్యూస్ విలేఖరికి కృతజ్ఞతలు తెలియజేశారు.





సీసీ రోడ్డు వేశారు..
మట్టి పోయడం మరిచారు

రోడ్డు దిగాలంటే ఇబ్బందులు

మట్టి పోయాలని డిమాండ్ చేస్తున్న స్థానికులు

25 Oct 2025 - Page 4



## యువత డ్రగ్ వైపు మళ్లకుండా డ్రగ్ నివారణ కల్పించాలి

**సీఐ బాలరాజ్**



**శంషాబాద్ అక్షిత ప్రతినిధి:** యువత మత్తుకు బానిసై తమ జీవితాలు నాశనం చేసుకోవసద్దని శంషాబాద్ ఆర్ జిఐఏ సీఐ బాలరాజు పోలీస్ స్టేషన్ ఆవరణంలో యువతను మత్తునుంచి పూర్తిగా విడుదల పొందేలా ముక్యంగా మాదక ద్రవ్యాలు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు యువతకు అమ్మకుండా వీటిని సరఫరా చేసే వారిపై ఉక్కు పాదం మోపాలని ఆయన అన్నారు. స్కూళ్లు కాలేజీలలో చదువుకునే విద్యార్థులకు అసలు మత్తు పదార్థాలు ఎవరు అందజేస్తున్నారని గుర్తుపట్టి వారి పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మంచి చదువు చదువుకొని ఉజ్వల భవిష్యత్తు కలిగిన విద్యార్థులు మత్తుకు చిత్తుకాకుండా మత్తు పదార్థాలను అసహ్యించుకునే విధంగా పోలీసులపై ఆ బాధ్యత ఉందన్నారు. మత్తు పదార్థాల రవాణాను ఎంత కట్టడి చేసిన పోలీసుల కల్లుగప్పి యువత మత్తును వాడుతూనే ఉన్నారని అసలు దేనికి మూలా కారణం ఎవరన్నా విషయాన్ని గుర్తుపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. యువత జీవితాలతో ఆటలాడుకుంటూ వారి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న మత్తు నుంచి విద్యార్థులకు విముక్తి కల్పిస్తామని పోలీస్ సిబ్బందితో సిఐ బాలరాజ్ ప్రతిజ్ఞ చేయించారు. నష ముత్తు భారత్ అభియాన్ పేరుతో నిర్వహించిన ఈకార్యక్రమాల్లో స్టేషన్ ఎసిపి,ఎస్సైలు, ఏఎస్ఐలు కానిస్టేబుల్ లో సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సారస్వత పరిషత్తు నుండి ఆవుల పోతురాజుకు ఆహ్వానం





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి,నాన్నే నాహీరో పుస్తక రచయిత ఆవుల పోతురాజుకు హైదరాబాదు తెలంగాణ సారస్వత పరిషత్తు నుండి ఆహ్వానం అందింది. ఈ వివరాలను గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, తెలుగు ఉపాధ్యాయిని ఎం.రమాదేవి వెంకటాచార్యులు మంగళవారం పత్రికలకు తెలియచేసారు. ఈనెల(నవంబర్) 23వ తేదీన హైదరాబాదు లోని సారస్వత పరిషత్తులో కోడూరి శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవం నిర్వహిస్తున్నారు. సారస్వత పరిషత్తు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి,డాక్టర్ జె.చెన్నయ్యల ఆధ్వర్యంలో జరిగే ఈ సాంస్కృతిక ఉత్సవంలో డాక్టర్ వాడ్రేవు చినవీరభద్రుడు,పద్మభూషణ్ డాక్టర్ కెవీ.వరప్రసాదరెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు కెవీ.రమణాచారి తదితరులు అతిధులుగా పాల్గొంటున్నారు.ఈ బాలల సాంస్కృతికోత్సవానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది మంది బాలలను అతిధులుగా ఆహ్వానించారు.సత్తుపల్లి నుండి బాల అతిధిగా పాల్గొనాలని ఆవుల పోతురాజు పేరును ఆహ్వాన పత్రంలో ప్రచురించారు.తాను రాసిన కథల పుస్తకం నాన్నే నాహీరో పుస్తక నేపథ్యాన్ని వివరిస్తూ సదస్సులో ఆవుల పోతురాజు ప్రసంగిస్తారు.

**నేను సదస్సులో పాల్గొంటున్నాను: ఆవుల పోతురాజు**

నన్ను బాలల సాంస్కృతికోత్సవంలో పాల్గొనాలని కోరుతూ సారస్వత పరిషత్తు వారు పంపిన ఆహ్వానం అందింది. ఇది నాకు లభించిన గొప్ప అవకాశంగా భావిస్తున్నాను.బాల అతిధిగా ఈ సదస్సులో మన సత్తుపల్లి ప్రాంతం నుండి పాల్గొంటాను.

## ఘనముగా కార్తీకమాస దీపోత్సవము

### శివ నామంతో మారుమోగిన శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయము

**శంషాబాద్ అక్షిత ప్రతినిధి:** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ కాపుగడ్డలో కొలువైన శ్రీ.నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో చివరి కార్తీక సోమవారం సందర్భముగా పెద్దలు కే. చక్రధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనముగా పార్థివలింగాభిషేకం,దీపోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ యొక్క కార్తీక మాస దీపోత్సవ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని ప్రతి ఒక్కరు కార్తీకదీపం వెలిగించి మహా శివుని కృపను పొందినారు. దేవాలయం మొత్తం ఓం నమశ్శివాయ, శివ నామముతో మారుమోగిపోయినది..శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయములో ఇదే విధముగా ప్రతి సంవత్సరము కార్తీక మాసం దీపోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు, మరియు అల్పాహారం వితరణ కార్యక్రమాలు చేసిన చక్రధర్ రెడ్డి భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా దేవాలయములో భక్తులకు ఏ విధమైన ఆటంకాలు కలగకుండా ప్రత్యేక సదుపాయాలు కల్పించినందుకు కమిటీ సభ్యులు, వాలంటీర్ లకు, మరియు మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సమాజ చైతన్యానికి పత్రికలు ప్రతీక

### డాక్టర్ ఆడేపు రాజేంద్ర ప్రసాద్



**వరంగల్, అక్షిత ప్రతినిధి:** సమాజ చైతన్యానికి పత్రికలు ప్రతీక అని డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ అన్నారు.

మంగళవారం జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా మంగళవారం వరంగల్ నగరం రామన్నపేట లోని తన నివాసంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన పలువురు జర్నలిస్టులను డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా సమస్యలు వెలికి తీసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రయోజనాలు జీతభత్యాలు ఉన్నా లేకున్నా మాట్లాడలేని వారి గొంతుకై సమస్యలు ఎదుటిసి స్వచ్ఛందంగా సమాజానికి తెలియజేస్తూ ప్రభుత్వాలను కట్టి లేపుతూ సామాజిక సేవ రంగంతో కృషి చేస్తున్న విలేకరుల సేవలు సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ (వరంగల్ వాయిస్), జక్కుల విజయకుమార్ (స్టార్ 9), బొట్ల స్వామిదాస్ (నవభారత్), డాక్టర్ పాలడుగుల సురేందర్ (అక్షిత), బావండ్లపల్లి కిరణ్ కుమార్ (నవతెలంగాణ), ఆరే రమేష్ (నమస్తే తెలంగాణ),సత్యం (ఆంధ్రప్రభ), తదితరులు పాల్గొనీ మాట్లాడుతూ సమాజానికి అనునిత్యం సేవలందిస్తున్న విలేకరులను గుర్తుంచుకొని సత్కరించడం అభినందించిన విషయమని అన్నారు.సమాజ శ్రేయస్సు కోసం జర్నలిజం నిరంతర సేవలు అందిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ప్రజలను మోసపరిచేందుకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ

**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మణికొండ మున్సిపల్ భారత రాష్ట్ర సమితి పార్టీ నేతలు ఆరోపించారు.

గత రెండు సంవత్సరములుగా బీ.సీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే అమలులో ఉన్న 15 శాతం గిరిజన షెడ్యూల్ తెగలకు, 10 శాతం హరిజన షెడ్యూల్ కులాల రిజర్వేషన్లకు అదనంగా బీ.సీలకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 46.33 శాతం ఉన్న జనభాకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కళ్ళబొల్లి కబుర్లు చెబుతూ తెలంగాణ వెనుకబడిన తరగతుల ప్రజానీకానికి నమ్మబలికి చివరికి భారత దేశ రాజ్యాంగ ధర్మాసనమైన సర్వోత్తమ న్యాయ స్థానం తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం చతికిల బడిందని మండిపడ్డారు. ఇక తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పలుమార్లు స్థానిక సంస్థల ఎన్నికల గురించి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన తదుపరి ఈ మధ్య జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో పార్టీ పరంగా బీ.సీ లకు 42 శాతం సర్పంచ్ ఎన్నికలలో రిజర్వేషన్ కల్పిస్తామని తెలియ జేయడం జరిగింది. స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలు అనేవి పార్టీ రహితంగా పార్టీ గుర్తులు



లేకుండా జరిగే ఎన్నికలు. కావున రాష్ట్ర ప్రభుత్వం తెలుపుతున్న 42 శాతం బీ.సీ రిజర్వేషన్లు ఏ రకంగా అమలు చేస్తారన్నది ప్రశ్నార్థకమే అని అనుమానం వ్యక్తం చేశారు. ఇకపోతే ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాలలో ఏకమొత్తంగా 12,769 గ్రామ పంచాయతీలు ఉండగా 25 శాతం షెడ్యూల్ కులాలు, తెగలకు పోగా, 42 శాతం బీ.సీ లకు పార్టీ పరంగా టికెట్లు కేటాయిస్తామని తెలియ జేస్తున్నారు. బీ.సీ లలో ఏ, బి, సి, డీ వర్గాలు,ముస్లిం మైనారిటీల 10 శాతం బి.సి-ఈ వర్గానికి చెందినవి కలుపు కుంటే దాదాపు 52 శాతం బీ.సీ లకు రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న పలు శాస్త్రీయ పద్ధతిలో చేపట్టిన సర్వేల ఆధారంగా బీ.సీ లు 42 శాతం ఉన్నారని, ఢిల్లీ నుంచి గల్లి వరకు గొంతు చించుకొని చెప్పడం జరిగినది. బీ.సీ లలో మైనారిటీ ముస్లింలను కలుపుకొని దాదాపు 162 కులాలు ఉన్నాయి మరి ఈ 162 కులాలలో ఏ కులానికి ఎంత శాతం రిజర్వేషన్ వర్తిస్తుందో ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించలేదు. కావున స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వచ్చే లోపు 162 కులాలలో ఏ కులానికి ఎంత శాతం ఏ గ్రామ పంచాయతీలు ఏ కులాలకు అనుగుణంగా తేల్చి చెప్పగలరో సవివరముగా తెలియ పరచ వలసిన కనీస బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ పాలనలో గల మంత్రులకు, సంబంధిత అధికారులకు ఉన్నదని ప్రశ్నించారు, కావున వెంటనే ఇట్టి విషయమై స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కంటే ముందే ప్రజలకు సవివరముగా తెలియ చేయాలని మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ బీ.సీ వర్గం ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నది. ఇట్టి కార్యక్రమంలో బుద్ధోలు బాబు, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, బండమీది మల్లేశ్, మొహమ్మద్ ఆరిఫ్, షేక్ ఆరిఫ్, శ్రీనివాస్ చారి, గోపి, ప్రశాంత్, సురేందర్ తది తరులు పాల్గొన్నారు.

## బునాది గాని కాల్వపనులను పూర్తి చేసి యాసంగి పంటకు సాగు నీటినందించాలి..

### ఎండి జహంగీర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



**వలిగొండ/అక్షిత న్యూస్:** సిపిఎం పార్టీ చేపట్టిన అనేక ప్రజా పోరాటాల ద్వారా బునాది గాని కాలువ పనుల పూర్తి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని పనులు ప్రారంభమైన నత్త నడకగా కొనసాగుతున్నాయని వెంటనే కాలువ పనులను వేగవంతం చేయాలని వచ్చే యాసింగి పంటకు సాగు నీటినందించాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామంలో అనేకమంది వృద్ధులకు పెన్షన్ రావడంలేదని 65 సంవత్సరాలకు పెన్షన్ మంజూరు చేస్తానన్న నిబంధనను ఎత్తివేయాలని 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ వృద్ధాప్య 4000 రూపాయలకు, వికలాంగులకు 6000 రూపాయలు ఇవ్వాలని, మహిళలకు ఇస్తానన్న 2500 వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, శాఖ కార్యదర్శి మారబోయిన నరసింహ, సహాయ కార్యదర్శి వేముల నాగరాజు, సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి, కొమ్మిడి సత్తిరెడ్డి, వడ్డేమాను వెంకటయ్య, వనం యాదయ్య, వడ్డేమాన్ రవి,మధు, మారబోయిన ముత్యాలు,ప్రశాంత్, కరుణాకర్,దశరథ తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహం చేసుకుంటే చంపేస్తారా

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాటేదాన్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహణ



**రాజేంద్రనగర్, అక్షిత న్యూస్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర చంద్ర శేఖర్ ప్రేమ వివాహం చేసుకున్నాడని అతని సోదరుడు ఎర్ర రాజశేఖర్ హత్యాచేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలనీ డిమాండ్ చేస్తూ కట్టేదాన్ చౌరస్థలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా మృతుడి బంధువులు మాట్లాడుతూ ప్రేమించి కులాంతర వివాహం చేసుకోవడం అన్యాయమా అని ప్రశ్నించారు ఎర్ర రాజశేఖర్ కిడ్నాప్ చేసి హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టిన వధువు తండ్రి కావలి వెంకటేష్ పాత్రధారులు సూత్రధారులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షకించాలని, హత్యకు గురైన ఎర్ర రాజశేఖర్ భార్య పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీసులు సైతం పట్టించుకోకుండా బాధితుని కొట్టారని మృతుని భార్య ఆవేదన వ్యక్తం చేసింది. పోలీసుల ముందే వధువు కుటుంబ సభ్యులు తన భర్తను కొడుతుంటే పోలీసులు చూస్తూ నిలబడి ప్రేక్షక పాత్ర పోషించారే తప్ప అడ్డుకోలేదు అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత దాదాపుగా 142 కుల దురహంకార హత్యలు జరిగాయి ఇలాంటి కేసులు తరచుగా పునరావృతం అవుతున్నాయి కనుక అదే హత్యానేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని, రాజ్యాంగబద్ధంగా కుల నిర్మూలన జరగాలంటే కులాంతర వివాహాలు జరగాలి దీనికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్య తీసుకోవాలి. అదేవిధంగా మృతుని కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించి, మృతుని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి, ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బచ్చలకూర స్వామి, చుక్క మోహన్, పార్టీ సభ్యులు బానోత్ శంకర్,శ్రీను కుమార్ మహేందర్ మొదలగు వారు పాల్గొన్నారు.

### అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో

# మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించే దిశగా మంగళవారం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ - 2025 కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వల్ల సొసైటీకి కలిగే హానికర ప్రభావాలపై అవగాహన పెంపొందిస్తూ, వాటి నిర్మూలన కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఇంచార్జి మెప్మ అధికారి ప్రమీల దేవి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వికాస్, మున్సిపల్ ఏఈ సన, బిల్ కలెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ లో పాల్గొన్న 250 మంది విద్యార్థులు**

శామీర్ పేట్ మండలం తర్కపల్లి లోని జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాధక ద్రవ్యాల పై పోలీస్ సిబ్బందితో పాటు సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొని సామూహిక



ప్రతిజ్ఞ చేశారు. మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటాలపై క్రియాశీల భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, ఏ ఒక్కరు డ్రగ్స్ భారిన పడకుండా చూస్తానని ప్రతిజ్ఞ చేశారు. అదేవిదంగా డ్రగ్స్ అమ్మేవారు, కొనేవారు, రవాణా చేసే వారు ఉంటే సంబందిత అధికారులకు సమాచారం ఇస్తానని ప్రతిజ్ఞలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జినోమ్ వ్యాలీ పోలీస్ సిబ్బంది, ఎంజెపిటిబిసిడెబ్ల్యూఆర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**గుండ్లపోచంపల్లి మున్సిపల్ లో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ**

గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నషా ముక్త్ భరత్ అభియాన్ కార్యక్రమములో భాగముగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల ఆదేశానుసారం మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ-2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ ఆర్.వెంకట్ గోపాల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల కొనుగోలు, అక్రమ రవాణ చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. డ్రాక్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ, తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ ఆర్టీసీ డిపోలో ప్రతిజ్ఞ చేసిన ఉద్యోగులు**

నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ ఆర్టీసీ డిపో లో డిపో మేనేజర్ ఎ.సుధాకర్ ఆధ్వర్యంలో డిపో సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది మాదక ద్రవ్యాల నిరోధక పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూల మాదక ద్రవ్యాలతో ఎటువంటి పరిణామాలు ఉంటాయో వాటిని ఎలా నిరోధించాలనే దానిపై వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిపో అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు, అసిస్టెంట్ ఇంజనీరు వి.స్నేహలత, డి.యం. ఆఫీస్ సూపరింటెడెంట్ పి.ఎస్.ఎన్ రావు, సెక్యూరిటీ ఎఎస్ఐ, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

### మొబైల్ షాప్స్ ఓనర్స్ సంఘటితంగా ఉండి, పోలీసుల సూచనలు పాటిస్తూ

# కార్యకలాపాలు నిర్వహించాలి

**మొబైల్ షాప్ యజమాని బాధ్యతగా సిసి కెమెరా ఏర్పాటు చేయాలి**

**మొబైల్ షాప్ యజమానులు డ్రగ్స్ రహిత పోస్టర్ల ను అతికించాలి**

**సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజ్**

**ఇబ్రహీంపట్నం మొబైల్, యాక్సెసరీస్ ఎలక్ట్రానిక్స్ షాప్స్ అసోసియేషన్ సమావేశం**

**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** మంగళవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని వైష్ణవి గార్డెన్స్ లో ఇబ్రహీంపట్నం మొబైల్ యాక్సెసరీస్ ఎలక్ట్రానిక్స్ షాపు ఓనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా అసోసియేషన్ అధ్యక్షులు నాయిని మహేష్ అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు






మాట్లాడుతూ..... ప్రతి వ్యాపారంలో వ్యాపారస్తులు, వివిధ షాపుల యజమానులు సంఘాటీతంగా ఉండడం అవసరం,ఇబ్రహీంపట్నం మొబైల్ ఆక్సిసిరీస్, ఎలక్ట్రానిక్స్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం నిజంగా అభినందించదగ్గ విషయామని,మొబైల్ షాప్ సమస్యలపై పోలీసుల సహకారం ఎల్లపుడు ఉంటుందని తెలిపారు.ఒకరి ఆధార్ కార్డు పై ఆ వ్యక్తి కి తెలియకుండా వేరొకరికి అదే ఆధార్ కార్డు తో సిమ్ కార్డును కొంతమంది షాప్ఓనర్స్ డబ్బుకు ఆశపడి ఇవ్వడం జరుగుతుందని,ఆలా చేస్తే షాప్ యజమాని సైతం బాద్యులు అవుతారని హెచ్చరించారు.దొంగ ఫోన్లను సైతం మొబైల్ ఫోన్ షాప్స్ యజమానులు లాక్ తీయడం,మొబైల్ నుండి అమౌంట్ డ్రా చేసి ఇవ్వడం షాప్ యజమానులు తెలియకుండనే సర్వీస్ ఇవ్వడం జరుగుతుందని ఇలాంటివి చేయకూడదని సూచించారు. అధ్యక్షులు నాయని మహేష్ మాట్లాడుతూ...వినియోగదారులకు మంచి సర్వీస్ అందించడం, సరైన విధానంలో మాట్లాడడం, షాప్ ఉండే ప్రతి వస్తువు, మొబైల్ ఫోన్స్, స్పేర్ పార్ట్స్ గూర్చి ప్రతి షాప్ లో వివరించడం జరుగుతుందని, తెలిసి ఏ షాప్ ఓనర్ కూడా దొంగ ఫోన్లు కొనడం జరగదని తెలిపారు. స్పేర్ పార్ట్స్, రిపేర్ కు మొబైల్ షాప్ ఓనర్స్ అందరూ ఒకే నిర్ణీత ధర నిర్ణయించి అమ్మకాలు జరపాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సూరమోని సత్యనారాయణ, చెరుకూరి మహేందర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రావుల యాదగిరి, విద్యాసాగర్ జనరల్ సెక్రెటరీ ఎండి సజద్ ట్రెజరీ రాము పలు షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధంపై సామూహిక ప్రతిజ్ఞ







**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి 5 సంవత్సరం లు పూర్తి అయిన సందర్భంగా జిల్లాలోని స్వయం సహాయక సంఘాలు,విద్యా సంస్థలు,అంగన్ వాడిలలో ప్రభుత్వ ఆదేశాల ననుసరించి మంగళవారం మాదక ద్రవ్యాల నిరోధం పై సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో మాదక ద్రవ్యాల నిరోధక సాముహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. నగర పాలక సంస్థ అవారణలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,మెప్మా పి.డి.యూసుఫ్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజన్న అధికారులు, మెప్మా పట్టణ స్వయం సహాయక సంఘాల సి.ఓ.లు.,ఆర్.పి.లు,

ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,వన్ టౌన్ సి.ఐ.అప్పయ్య,ప్రిన్సిపాల్ భగవంత్ చారి,ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలసి మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ



**ఆత్మకూర్(ఎం)/అక్షిత న్యూస్:** మండల కేంద్రంలో అన్ని గ్రామాల సొసైటీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి,ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మత్స్య పారిశ్రామిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయి కుమార్,రాష్ట కార్యదర్శి జానకిరామ్,జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారావు,పలువురి సహకారాలతో,అలాగే మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షుడు ఎద్దు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలు గ్రామాలైన పల్లెపహాడ్,పారుపల్లి, కొరటికల్, మోరిపిరాల,రహీమ్ ఖాన్ పేట,ఖప్రాయిపల్లి, తుక్కపురం,కూరెళ్ళ,రాయిపల్లి ,పల్లెర్ల సొసైటీలకు చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా మత్స్యకారులకు తోడ్పాటు అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి అధికారులకి కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సలీం,నరేష్,చరణ్, సయిూద్,సొసైటీల అద్యక్ష, కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు,

## బాల కార్మికుల నిర్మూలన-బాల్య వివాహాలపై అవగాహన



**ఆత్మకూర్(ఎం)/అక్షిత న్యూస్:** బాలల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో బాలల హక్కులు,బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన,అత్యవసర సమయంలో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ల 1098,100,112 అలాగే తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది,ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా సి డబ్ల్యూ సి మెంబర్ కునగల మల్లేశం  ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలని భవిష్యత్తుకు బడిలోనే పునాదులు వేసుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ పద్మ,స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య,పిఎల్వి పారా లీగల్ వాలంటీర్లు కానుగంటి శ్రీశైలం,అలుగోజు విజయలక్ష్మి,ఎండి మౌలానా,  డిసిపియు యూనిట్ సభ్యులు శ్వేత,రచ్చ భారతి,ఏటిఎస్ ఓ సరిత,అంజుమారా,జవీద్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు,

**జన నివాసాలలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడంతో.. నిత్యం ప్రమాదాలు జరిగి**

## అవస్థలు పడుతున్న ప్రజలు

**జాతీయ మానవ హక్కుల మండల చైర్మన్ నోముల రవీందర్ రెడ్డి**



**ఆత్మకూర్(ఏం)/అక్షిత న్యూస్:** మద్యం షాపులను (లిక్కర్ షాప్స్) అనధికారంగా లేదా అధికారికంగా స్థాపించే విషయంలో ప్రభుత్వ నియమ నిబంధనలు కొన్ని కీలక పరిమితులను విధిస్తున్నాయి,ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ ఆత్మకూరు మండల చైర్మన్ నోముల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రంలో మద్యం షాపులు నివాస ప్రాంతాలకు, పాఠశాలలు, దేవస్థానాలు వంటి ప్రజా ప్రదేశాలకు ఒక నిర్దిష్ట దూరం ఉండాలని ప్రభుత్వ నిబంధనలు పేర్కొంటాయి,రాష్ట్రాల్లో  ముఖ్యమైన నియమాల పాలసీ ప్రకారం మద్యం షాపులు నివాస ప్రాంతాలకు, విద్యా సంస్థలు, దేవాలయాలు వంటి ప్రదేశాలకు 100 మీటర్ల దూరం అవతల ఏర్పాటు చేయాలి,మద్యం షాపు లైసెన్సింగ్ లేదా స్థాన పరిమితి ఎక్సైజ్ శాఖ నిర్ణయానికి లో బడి ఉండాలి,పాలనాపరంగా, కొన్ని సందర్భాల్లో ప్రజలు మద్యం షాపు తమ నివాస ప్రాంతానికి దగ్గరలో ఏర్పాటు చేయడం విరుద్ధంగా ఉండడంవల్ల వేధింపులకు దారి తీయొచ్చు, అధికారులు మామూళ్ల మత్తులో పడి చూసి చూడనట్టు వదిలేస్తున్నారు,ఇకనైనా ఎక్సైజ్ శాఖ స్పందించి ఊరికి దూరంగా  మద్యం దుకాణాలు ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు...

# ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత

**గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆతిథ్య ఉపన్యాసంలో ఆర్బీఐ పూర్వ గవర్నర్ డాక్టర్ దువ్వూరి**





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** ధర స్థిరత్వం ప్రధానంగా కేంద్ర బ్యాంకుల బాధ్యత (మనదేశంలో ఆర్బీఐ) అని ప్రముఖ ఆర్థికవేత్త, రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ డాక్టర్ దువ్వూరి సుబ్బారావు స్పష్టీకరించారు.గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్,హైదరాబాదులో ఆయన 'కేంద్ర బ్యాంకుల ఆర్థిక విధి', 'సమస్యలను పరిష్కరించడం: కేంద్ర బ్యాంకింగ్ భవిష్యత్తు'అనే రెండు అంశాలపై మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు.ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత అయినప్పటికీ,సరఫరాలో లోపాలు తలెత్తినప్పుడు పన్ను సర్దుబాట్లు లేదా సబ్సిడీలు వంటి ప్రభుత్వ ఆర్థిక జోక్యం అవసరమన్నారు.ఎన్నికైన ప్రభుత్వాలు స్వల్పకాలిక లక్ష్యాలతో,తిరిగి ప్రజామోదం పొందే లక్ష్యంతో పనిచేస్తాయి కాబట్టి,స్వతంత్ర కేంద్ర బ్యాంకు అవసరమని ఆయన స్పష్టీకరించారు.ధర స్థిరత్వం, వృద్ధి,ఉపాధికి మద్దతు ఇవ్వడం, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడం అనేవి ఆర్బీఐ ప్రధాన లక్ష్యాలని డాక్టర్ దువ్వూరి చెప్పారు.ధర స్థిరత్వాన్ని తక్కువ,స్థిరమైన ద్రవ్యోల్బణంగా నిర్వచించడం ద్వారా,ద్రవ్య విధానం,రెపో రేటు ద్రవ్యోల్బణం,వినియోగం, పెట్టుబడి,మొత్తం ఆర్థిక కార్యకలాపాలను ఎలా ప్రభావితం చేస్తాయో ఆయన వివరించారు.

'ద్రవ్యోల్బణం పేదలపై అతి పెద్ద పన్ను'గా డాక్టర్ సుబ్బారావు అభివర్ణిస్తూ,డబ్బుల (కరెన్సీ)పై విశ్వాసాన్ని కొనసాగించడం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ దువ్వూరి వివరించారు.అధిక ద్రవ్యోల్బణం,ప్రతి ద్రవ్యోల్బణం.. రెండూ ఆర్థిక పనితీరును తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొంటూ,వడ్డీ రేట్లు,ఓపెన్ మార్కెట్ కార్యకలాపాల ద్వారా ఆర్బీఐ ద్రవ్యతను ఎలా నిర్వహిస్తుందో విశదీకరించారు.ద్రవ్యోల్బణ అంచనాలు స్వీయ-సంతృప్తిగా మారగలవు కాబట్టి,కేంద్ర బ్యాంకులు వాటిని చాలా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు.

ఆర్బీఐ కీలక విధులను డాక్టర్ సుబ్బారావు ఏకరువు పెట్టారు. కరెన్సీని ముద్రించి-పంపిణీ చేయడం,ద్రవ విధానాన్ని రూపొందించడం,(విదేశీ) మారకపు రేట్లను నిర్వహించడం, ఆర్థిక సంస్థలు,మార్కెట్లను నియంత్రించడం,చెల్లింపు-పరిష్కార వ్యవస్థలను పర్యవేక్షించడం,ప్రభుత్వాలు, బ్యాంకులకు బ్యాంకర్ గా పనిచేయడం,ఆర్థిక అభివృద్ధి ప్రోత్సహించడం,ఆర్థికాభివృద్ధి అందరి దరికి చేర్చడమని ఆయన తెలియజేశారు.2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని గుర్తుచేసుకుంటూ,డాక్టర్ రావు ఆర్బీఐ గవర్నర్ గా తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.అల్లకల్లోల సమయాలలో విశ్వసనీయత, ప్రశాంతమైన నాయకత్వం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆర్థిక వ్యవస్థ యొక్క పరస్పర అనుసంధాన స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని,బ్యాంకింగ్, బ్యాంకింగేతర సంస్థలను నియంత్రించడం ద్వారా ఆర్బీఐ రూపాయి క్రమబద్ధమైన కదలికను ఎలా నిర్ధారిస్తుందో, ఆర్థిక స్థిరత్వాన్ని ఎలా నిర్వహిస్తుందో డాక్టర్ దువ్వూరి విశదీకరించారు.విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలిస్తూ, విస్తృతంగా పుస్తకాధ్యయనం చేయమని వారిని ప్రోత్సహించారు.తొలుత,జీఎస్ బీ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, పీజీ విభాగాధిపతి ప్రొఫెసర్ రనజీ అతిథిని స్వాగతించి, సత్కరించారు.ప్రొఫెసర్ అజయ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.విద్యార్థులు ఎస్.శాండిల్య అతిథిని పరిచయం చేయగా,ఆర్.ఎస్.మీనాక్షి, జి.అన్సికలు వందన సమర్పణ చేశారు.

### మత్తు మాయను తరిమికొట్టేందుకే

# నషా ముక్తి భారత్ అభియాన్

**ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నషా ముక్తి భారత్ కుశాల్ భారత్ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ పురపాలక సంఘం పరిధిలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ 2025 కార్యక్రమాన్ని జడ్పీహెచ్ఎస్ ఇస్నాపూర్ పాఠశాలలో పిల్లలచే మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు మాట్లాడుతూ...దేశంలోని విద్యార్థులు,యువత బంగారు భవిష్యత్తును మాదక ద్రవ్యాలు నాశనం చేస్తున్నాయని అన్నారు.గణాంకాల ప్రకారం.. 25 ఏళ్లలోపు యువతే అధికంగా బానిసలవుతుండటం ఆందోళన కలిగిస్తున్న



అంశమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మత్తు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతోపాటు సమాజంలో కుటుంబం గౌరవం,ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తాయని అన్నారు.మానసిక ఒత్తిళ్ల ప్రభావమో...తోటి స్నేహితుల ప్రోద్బలమో... కారణం ఏదైతేనేం...? పిల్లలు, యువతనూ మత్తుమేఘాలు కమ్మేస్తుకుంటున్నాయని తెలిపారు.చాటు మాటు అంగళ్లు దాటుకుని పాఠశాలలు,కళాశాల ప్రాంగణాలకూ మాదక ద్రవ్యాలు విస్తరిస్తున్నాయి.భారత పౌరులుగా అందరం కలిసికట్టుగా దీనిని అరికట్టాలని అన్నారు.మాదక ద్రవ్య రహితంగా తీర్చిదిద్దడమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రధానోద్దేశమని, గల్లీల్లోకి చేరువైన మత్తును తరిమికొట్టడానికి..కేంద్ర ప్రభుత్వం నశా విముక్త భారత్ అభియాన్ కార్యక్రమం అమలు చేస్తోందని,భారతదేశాన్ని మాదక ద్రవ్య రహితంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధానోద్దేశమనీ అన్నారు.కేంద్ర సామాజిక న్యాయం,సాధికారత శాఖ మంత్రి థావర్ చంద్ గెహ్లాట్ దీనిపై అధిక శ్రద్ధ చూపిస్తున్నారు"నశా ముక్త భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 100కు పైగా డీ-అడిక్షన్ కేంద్రాలు నడుస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు శేఖర్ భాష ఆర్జె, డి.ఈ.నరసింహారాజు, మున్సిపల్ సిబ్బంది రాజ్ కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుల దూరహంకార హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య




**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** షాద్ నగర్ లో జరిగిన కుల దూరహంకార హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఇబ్రహీంపట్నం బస్టాండు వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ షాద్ నగర్ లో జరిగిన కుల దూరహంకార హత్యకు కారకులతోపాటు హత్యకు సహకరించిన ఏఎస్ఐ శ్రీరాములు, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లను చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర చంద్ర శేఖర్ ప్రేమ వివాహం చేసుకున్నాడని అతని సోదరుడు ఎర్ర రాజశేఖర్ ను కిడ్నాప్ చేసి హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టిన వధువు తండ్రి కావలి వెంకటేష్ పాత్రధారులు సూత్రధారులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గత నెల రోజుల క్రిందట ఎర్ర రాజశేఖర్, భవాని ప్రేమించుకుని చట్టబద్ధంగా మేజర్లు కావడంతో వివాహం చేసుకున్నారని దీనిని జీర్ణించుకోలేని వధువు తండ్రి కావలి వెంకటేష్ మొయినాబాద్ పోలీసుల సహాయంతో పోలీస్ స్టేషన్లోని ఎర్ర చంద్రశేఖర్ తండ్రిపై అన్న జగన్ పై దాడి చేసిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని పోలీసులు సైతం కొట్టారని అదే అలుసుగా తీసుకున్న వధువు తండ్రి కావలి వెంకటేష్ ఈ కులాంతర వివాహానికి ఎర్ర రాజశేఖర్ పూర్తిగా సహకరించాడనే ఉద్దేశంతో మాటుగాసి మాట్లాడుకుందాంరా అని పిలిచి నవాబుపేట ఏరియాలో విపరీతంగా కొట్టి సజీవ దహనం చేయటం మానవ మృగాలుగా క్రూర హత్యకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు 142 కు చేరుకున్నాయని పోలీసుల యొక్క నిర్లక్ష్యం పోలీసులు చట్టాన్ని ఉల్లంఘించడం వల్ల జరుగుతున్న వరుస కుల దురహంకార హత్యల్లో భాగమేనని తెలిపారు. కుల దురహంకారంతో మానవ మృగాలుగా ప్రవర్తిస్తూ నవ యువకులను బలి తీసుకుంటున్నారన్నారు. ఈ కుల దురహంకార హత్యలను రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షిస్తుందన్నారు. కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయడం లేదన్నారు. ఈ హత్యలో కేవలం వధువు తండ్రి ఒక్కడే కాదని ఈ హత్య వెనుక అనేకమంది ఉన్నారు. ఇలాంటి కుల దురాహంకారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా పోలీసులు తమ ప్రవర్తన మార్చుకొని చట్టబద్ధంగా మేజర్లైన ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పోలీసుల రక్షణ వైఫల్యం కారణంగా జరుగుతున్న హత్యలను నివారించాలని చెప్పారు. మేజర్ అయిన ప్రతి యువతి, యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకుని స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిందన్నారు. దానిని ఎలా ఉల్లంఘిస్తారని చెప్పారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలన్నారు

మరణించిన రాజశేఖర్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆమె కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

కిడ్నాప్ కేసు మాత్రమే కాకుండా హత్యానేరంతో పాటు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . కుల దురహంకార హత్యలు జరిగినప్పుడు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం వల్ల ఈ హత్యలు పెట్రేగిపోతున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, జగదీష్, కందుకూరి జగన్, రామచందర్, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, బుగ్గరాములు, అంజయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, వీరేష్, సత్యనారాయణ, రమేష్, చందు నాయక్, ప్రభాకర్, యాదగిరి, రాజు, మహిళా సంఘం నాయకురాలు విజయమ్మ, ఇందిరా, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు మారిన ప్రజల బతుకులు మాత్రం మారడం లేదు

### గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక కుంటుపడిన అభివృద్ధి

### వేముల బిక్షం సిపిఎం మండల కార్యదర్శి



**ఆత్మకూర్(ఎం)/అక్షిత న్యూస్:** సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఆత్మకూర్(ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఇంటింటి కి గ్రామీణ కుటుంబ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం పాల్గొని గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పాలకులు మారుతున్నారు తప్ప..ప్రజల బ్రతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు,గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేక అభివృద్ధి మొత్తం కుంటుపడిందని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదని అన్నారు,ప్రజలకు గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని, గ్రామంలో మొత్తం పూర్తిస్థాయిలో అండర్ డ్రైనేజీతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు, తిమ్మాపురం నుండి సర్వేపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు వేయాలి,తిమ్మాపురం గ్రామంలో కొత్త పింఛన్లు సిసి రోడ్లు వైకుంఠధామం స్మశాన వాటికను వెంటనే నిర్మించాలి అలాగే ప్రతి ఊర్లో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు, అనేకమైనటువంటి సమస్యలు మా దృష్టికి వస్తున్నాయని భవిష్యత్తులో ఈ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే దిశగా సిపిఎం పార్టీ నాయకత్వం పనిచేస్తుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రాచమల్ల సత్తయ్య,తుమ్మల సత్యనారాయణ రెడ్డి, బుచ్చయ్య,నరసయ్య, మల్లయ్య,నర్సయ్య,రామ నర్సయ్య,లక్ష్మయ్య శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు,

## షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధం



**గుండాల/అక్షిత న్యూస్:** గుండాల మండలం పరిధిలోని మరిపడిగా గ్రామానికి చెందిన రైతు బోయిని అంజయ్య ఇంట్లో నిల్వ ఉంచిన సుమారు 40 క్వింటాళ్ల పత్తి షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకొని పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంటలు చెలరేగిన వెంటనే గ్రామస్థులు అప్రమత్తమై సహాయ చర్యలు చేపట్టినప్పటికీ అప్పటికే పత్తి పూర్తిగా కాలిపోయింది.ఈ ప్రమాదంలో లక్షల రూపాయల ఆర్థిక నష్టం జరిగినట్లు అంచనా. ప్రాణనష్టం సంభవించకపోవడం అదృష్టకరం. ఈ ఘటనతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతు బోయిని అంజయ్య కుటుంబానికి ప్రభుత్వం తక్షణం ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఖమ్మం నగరం కి చెందిన 10 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ గ్రంథాలయ వారోత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కరుణ కుమారి గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కేవిఎస్ఎల్ ఎన్ రాజు సెక్రటరీ ఇమామ్ గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ సిహెచ్ శ్రీనివాస్ ఎస్ లలిత కుమారి అఖిల్ సుమలత విజయ కుమారి నాగలక్ష్మి రవిబాబు భూక్యా బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తల్లాడ లో మంత్రి పొంగులేటి పర్యటన...

### పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం తల్లాడ మండలంలో పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్ తెలిపారు. ఉదయం 9 గంటలకు బాలపేట గ్రామంలో నూతన పంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొని తల్లాడ పట్టణంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు . మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ కూడా పాల్గొంటారని తెలిపారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## మహా పడిపూజ మహెూత్సవంలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాయపోల్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ బుయ్య సుధాకర్ గౌడ్ గురు స్వామి (18 వ మెట్టు) మంగళవారం రోజు నిర్వహించిన మహా పడిపూజ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించిన టిపిసిసి సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డొంకని మహేందర్ గౌడ్, ఎస్ కే జావేద్, ఆర్కే ప్రవీణ్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి, వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు, భక్తులు , బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల పునరుద్ధరణకి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం, హైడ్రాకీ మద్దతుగా మానవ హారం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ, పరిరక్షణ కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో తమ్మిడి కుంట వద్ద విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ , టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , నాయకులు వంశీ, గోకినేపల్లి రమేష్, ప్రవీణ్ , రత్నచారి, సంజయ్, నందు, కిశోర్, రాజేష్, రాము, గురువులు, రమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## అర్చక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వన భోజనం



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి పట్టణలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాస వన భోజనాల కార్యక్రమంలో భాగంగా సత్యనారాయణ స్వామి వ్రతం, ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన వనపర్తి జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు పివి లక్ష్మీకాంతాచార్యుల దంపతులు ఈ కార్యక్రమంలో జిల్లాలోని అర్చక సంఘం సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారీ, ర్యాగింగ్ జోలికి పోవద్దు

### వరంగల్ సిపి




**వరంగల్, అక్షిత బ్యూరో:** యువత మత్తు పదార్థాల జోలికి పోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ మెడికల్ విద్యార్థులకు సూచించారు. ఈ ఏడాది వరంగల్ మెడికల్ కళాశాలలో నూతంగా ప్రవేశం పొందిన యం. బి. బి.ఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంతో దేశం నలుమూలల నుండి వరంగల్ నగరంలో వైద్య విద్యను అభ్యసించేందుకు వచ్చిన విద్యార్థులకు వరంగల్ నగరం సాధంగా ఆహ్వానం పలుకుతోంది. సీపీ ముందుగా ర్యాగింగ్ అంశం పై మాట్లాడుతూ కళాశాలలో జూనియర్, సీనియర్ల మధ్య స్నేహ పూర్వకమైన వుండాలని, జూనియర్లకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శకులు నిలిచి, జూనియర్ విద్యార్థుల విద్యాభివృద్ధిలో సహకారం అందించుకోవాలని. అలాకాకుండా ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడితే చట్టం తనపని తాను చేసుకుంటు పోతుందని ముఖ్యంగా ర్యాగింగ్ కు పాల్పడితే ఆరు నెల నుండి జీవిత కాలం జైలుశిక్ష పడవచ్చని. విద్యార్థులు ఇలాంటి చర్యలకు పాల్పడితే విద్యార్థులపై నమోదయ్యే కేసుల కారణంగా భవిష్యత్తులో ఎన్నో సమస్యలు ఎదురుకావడంతో పాటు మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోలేరని సీపీ తెలిపగా, ముఖ్యంగా విద్యార్థులకు ఇదే సమయంలో మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని. వీటి వినియోగిం వలన విద్యార్థులు తమ జీవితాలను అంధకారం చేసుకోవడంతో పాటు, ఆరోగ్య, ఆర్థికపరంగా చాలా నష్టపోతారని, ముఖ్యంగా మీ కోసం జీవించే తల్లిదండ్రుల సంతోషాన్ని దూరం చేస్తారని. ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే కాలేజీ యాజమాన్యంకు గాని లేదా స్థానిక పోలీసులకు, నార్కోటిక్ విభాగం 1908 నంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గొప్యం వుంచబడుతుందని సీపీ తెలిపారు. సైబర్ నేరాలపై సీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నేర గాళ్ళు టెక్నాలజీ వినియోగించుకొని నేరాలకు పాల్పడుతున్నారని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి మీ సెల్ ఫోన్లకు, ఈమెయిల్ కు వచ్చే సందేశాల పట్ల అప్రమత్తం వుండాలని. తెలియని వెబ్ సైట్లలో మీ వ్యక్తిగత సమాచారం, ఫోటోలను పోస్ట్ చేయవద్దని, ప్రధానం గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్ లైన్ ద్వారా ఎలాంటి లావాదేవీలు జరపవద్దని, అలాగే పెట్టుబడులు పెట్టవద్దని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం ర్యాగింగ్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సీపీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు వాల్ పోస్టర్ల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్,వరంగల్ ఏ. ఎస్పీ శుభం నాగ్, నార్కోటిక్, సైబర్ విభాగాలకు చెందిన డి.ఎస్పీలు, రమేష్, గిరికుమార్, కె. యం. సి ప్రిన్సిపాల్ డా. సంధ్యారాణి, యం. జి. యం సూపరింటెండెంట్ డా. హరిచంద్ర రెడ్డి మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ కరుణాకర్తో పాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం డిపిఇఓ నాగేంద్ర రెడ్డి ఆదేశానుసారం, సత్తుపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్యర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శాంతి నికేతన్ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్.ఐ శేఖర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం అధికమైనా మరియు వ్యసనపరులైనా వివిధ మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైన సామాజిక, మానసిక మరియు శారీరక సమస్యలకు దారితీస్తుంది. ఇది ఇప్పుడు తీవ్రమైన సామాజిక సమస్యగా మారింది, ఇది వ్యక్తుల ఆరోగ్యం క్షీణించడానికి దారితీస్తుంది. దీనిని ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, ఆగస్టు 15, 2020న నషా ముక్త్ భారత్ అభియాన్ (యన్.ఎం.బి.ఎ)ను ప్రారంభించింది. నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నివారణ, అంచనా, చికిత్స, పునరావాసం, అనంతర సంరక్షణ, ప్రజా సమాచార వ్యాప్తి మరియు సమాజ అవగాహన కార్యక్రమాలను సమన్వయం చేస్తారు. యువత ఎక్కువగా ఏదో సరదాగా, స్నేహితుల ప్రోద్బలంతో స్టార్ట్ అయిన మాదక ద్రవ్యాలు తర్వాత వ్యసనంగా మారుతుందని , ఇది వ్యక్తిని శారీరకంగా ,మానసికంగా మరియు సామాజికంగా క్షీణింపచేస్తుంది, మాదక ద్రవ్యాలు నిరోధించేందుకు చట్టాలు చాలా కఠినం గా ఉన్నాయని ఒకసారి ఎన్ డిపిఎస్ యాక్ట్ లో కేసు నమోదు ఐతే భవిష్యత్తు లో ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు అవుతారు అందుకే విద్యార్థులు , యువత మాదక ద్రవ్యాల వాడకానికి దూరంగా ఉండాలని తెలిపారు. ప్రిన్సిపాల్ మమన్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారు, మీరు ఎటువంటి వ్యసనాలకూ లోను కాకుండా చదువు పై దృష్టి పెట్టి , ఉన్నత స్థాయిలో నిలిచి తల్లిదండ్రులకి, కళాశాలకి మంచి పేరు తీసుకురావాలి అని తెలిపారు. తర్వాత మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా సామూహిక ప్లెడ్జ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది , కళాశాల కరస్పాండెంట్,లెక్చరర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

### చింతలపాలెం మండల ఎమ్మార్వో సురేందర్ రెడ్డి





**అక్షిత న్యూస్ మునగాల:** మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో. హైదరాబాద్ వాస్తవ్యులు ప్రస్తుతం చింతలపాలెం మండలం తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల సురేందర్ రెడ్డి లక్ష్మీ దంపతుల కుమారుడు రితికేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా తహసిల్దార్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలా తమ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు మానసిక వికలాంగులకు అనాధలకు అన్న వితరణ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అలాగే ప్రతి ఒక్కరూ . సామాజిక దృక్పథంతో సేవాభావాన్ని కలిగి ఉండాలని. తమ తమ గృహాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఇలాంటి ఆశ్రమాల్లో ఉన్న వారికి తమకి తోచిన విధంగా సహాయ సహకారాలు అందించి వారికి అండగా నిలవాలని అలాగే ఎన్నో సంవత్సరాలుగా. ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని ఇలా ఆశ్రమం నిర్వహిస్తున్న నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ సేవల అభినందనీయమని ప్రతి ఒక్కరూ ఇలాంటి ఆశ్రమ నిర్వాహకులకు. ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.